క్లుప్తంగా

ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌కు సన్మానం



మడికొండ: కాజీపేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న సుజాతను కాజీపేట ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో మడికొండ తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు ఆదివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మడికొండ అడ్డా అధ్యక్షుడు బరిగల కృష్ణమూర్తి, ముఖ్య సలహాదారుడు పనబోయిన రాజు, దార సూరి, ప్రధాన కార్యదర్శి బుర్ర ఎల్లగౌడ్, ఉపాధ్యక్షుడు ఎండీ.సలీం, వస్కుల రాజ్‌కుమార్, బోగి రాజు, గాదెపాల కిరణ్, లింగాల సురేష్, ముకుందం, ఎండీ.సాదిక్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

సీఐ దేవేందర్‌కు అభినందన



కరీమాబాద్: గ్రేటర్ వరంగల్ పరిధిలోని రంగశాయిపేట టీచర్స్‌కాలనీకి చెందిన పెండ్యాల దేవేందర్.. ఎస్సై నుంచి ఇటీవల సీఐగా పదోన్నతి పొందిన నేపథ్యంలో ఆయనను కాలనీవాసులు ఆదివారం కలిసి సన్మానించారు. పూలమొక్క ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతూ ఉద్యోగరీత్యా మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ బాధ్యులు మర్రి రంజిత్, మన్యం అశోక్, వద్ది సాయిబాబు, సత్యనారాయణ, రాజగోపాల్, బొల్లం రాజు, తాళ్లపల్లి రమేష్, కర్పూరపు సురేష్ పాల్గొన్నారు.

కేయూలో ఇద్దరికి డాక్టరేట్




అరుణ్‌కుమార్ రాజు

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో ఇద్దరి పరిశోధకులకు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం పరిశోధకుడు మహిపతి అరుణ్‌కుమార్‌కు డాక్టరేట్ ప్రకటించింది. అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ ట్రిబల్ డెవలప్‌మెంట్ ఇన్ ఐదు అండ్ ఆరవ షెడ్యూల్డ్ ఏరియాస్ – ఏ కంపారేటివ్ స్టడీ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి మహిపతి అరుణ్‌కుమార్‌కు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి తెలిపారు. ఆ విభాగం ప్రొఫెసర్ టీ.యాదగిరిరావు పర్యవేక్షణలో అరుణ్‌కుమార్ తన పీహెచ్‌డీ పూర్తిచేశారు. అలాగే, కేయూలోని ఇంగ్లిష్ విభాగం పరిశోధకుడు మూషిక రాజుకు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. స్టేటస్ ఆఫ్ ఉమెన్ ఏ స్టడీ ఆఫ్ సెలెక్ట్ ఇండియన్ అండ్ కెనడియన్ ఉమెన్స్ నోవెల్స్ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి మూషిక రాజుకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి తెలిపారు. ఆ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ దీపాజ్యోతి పర్యవేక్షణలో రాజు తన పీహెచ్‌డీ పూర్తిచేశారు.

తిలక్‌కు ఘన నివాళి



వరంగల్: స్వాతంత్ర్యోద్యమ పోరాటంలో స్వతంత్రమే నా జన్మహక్కు అని నినదించి యువతను సంఘటితం చేసిన గొప్ప నాయకుడు లోకమాన్య బాల గంగాధర్ తిలక్ అని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ అన్నారు. తిలక్ జయంతిని పురస్కరించుకొని 21వ డివిజన్‌లోని ఆయన విగ్రహానికి ఆదివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు సముద్రాల పరమేశ్వర్, బాకం హరిశంకర్, కుసుమ సతీష్, కొమాకుల నాగరాజు, శ్రీనివాస్, సత్యనారాయణ, రాజు, ఓం ప్రకాశ్ కోలారియా, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాంరెడ్డి జన్మదిన వేడుకలు



శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

దామెర : దామెర సర్పంచ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గురిజాల శ్రీరాంరెడ్డి జన్మదిన వేడుకలను వరంగల్‌లోని ఆయన నివాసంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాంరెడ్డి అభిమానులు, బీజేపీ నాయకులు ఆయనను గజమాలతో సత్కరించి పూలబొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జయంత్ లాల్, మండల అధ్యక్షుడు జంగిలి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

'మణిపూర్' నిందితులను శిక్షించాలి



కరీమాబాద్: నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న ప్రజాసంఘాల నాయకులు



కాజీపేట చౌరస్తాలో ఆందోళన చేస్తున్న మాల కుల సంక్షేమ సంఘం సభ్యులు

కరీమాబాద్: మణిపూర్‌లో మహిళలపై అమానవీయ ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి డిమాండ్ చేశారు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కరీమాబాద్ ఎస్‌బీఐ సెంటర్‌లో కళ్లకు గంతలు కట్టుకుని, నల్లబ్యాడ్జీలు ధరించి ఆదివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ ఘటన జరిగి ఐదు రోజులు కావస్తున్నా నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ, ఐద్వా, ఎస్ఎఫ్ఐ, ప్రజామండలి నాయకులు గున్నాల ప్రభాకర్, ఉపేందర్, అప్పాజి వాణి, అక్షిత, శృతి, యాకుబ్‌పాషా, జుబేదా, ఇస్మాయిల్, సూరయ్య, మాషు, రెహమా, రవీందర్, మహబూబ్, మురళి, సదానందం, మల్లేష్, రాఘవరెడ్డి, మాద రజిత, రతన్, శ్రీను, రాజు పాల్గొన్నారు.

కాజీపేట చౌరస్తాలో ఆందోళన

కాజీపేట: మణిపూర్‌లో జరిగిన దారుణ ఘటనను నిరసిస్తూ కాజీపేట చౌరస్తాలో తేజోమాయి మాల కుల సంక్షేమ సంఘం సభ్యులు ఆదివారం ఆందోళన నిర్వహించారు. సంఘం అర్బన్ జిల్లా అధ్యక్షుడు మర్యాల కృష్ణ ఆధ్వర్యంలో కడిపికొండ క్రాస్ రోడ్డు నుంచి కాజీపేట చౌరస్తా వరకు ర్యాలీ తీశారు. అనంతరం అక్కడ బైటాయించి మణిపూర్ ఘటనకు బాధ్యులను కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైల్వే జేఏసీ నాయకులు దేవులపల్లి రాఘవేందర్, కొండ్ర నర్సింగరావు, సిరిల్ లారెన్స్, తండమల్ల వేణు, బర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ అయిలయ్య

కేయూ క్యాంపస్: విద్యార్థి దశలోనే లక్ష్యాలను నిర్దేశించుకొని కష్టపడి చదివితేనే భవిష్యత్‌లో ఉన్నత స్థానానికి ఎదగవచ్చని హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బన్న అయిలయ్య సూచించారు. హనుమకొండలోని కళాశాల ఆడిటోరియంలో ఎంబీఏ, ఎంకామ్ చివరి సంవత్సరం విద్యార్థులకు మొదటి సంవత్సరం విద్యార్థులు వీడ్కోలు సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కామర్స్ విద్యార్థులు వ్యాపార రంగంలోను రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ మాదాసి కనకయ్య, మయూరి శ్రీవాత్సవ, సురేష్, రజిని, గిరిప్రసాద్, సోమశేఖర్, విద్యార్థులు గోపాలకృష్ణ యాదవ్, మానస, ప్రశాంత్, స్వర్ణ, మానస, సారిక, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ సెహెగల్ జీవితం ఆదర్శం



మాట్లాడుతున్న నలిగంటి రత్నమాల

కాశిబుగ్గ: స్వాతంత్ర్య పోరాట యోధురాలు కెప్టెన్ లక్ష్మీ సెహెగల్ జీవితం దేశానికే ఆదర్శమని ఐద్వా వరంగల్ జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల అన్నారు. ఏసీరెడ్డినగర్‌లో ఐద్వా ఆధ్వర్యంలో లక్ష్మీ సెహెగల్ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీ సెహెగల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆదివారం నివాళులర్పించారు. అనంతరం రత్నమాల మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం తన జీవితానే త్యాగం చేసిన మహనీయురాలు డాక్టర్ లక్ష్మీ సెహెగల్ అని గుర్తుచేశారు. రాష్ట్రపతి పదవికి పోటీ చేసిన తొలి మహిళ అని చెప్పారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు రంగరాజు విజయ, నల్ల రేణుక, భవాని, వాణి, సునీత, అస్మా, రజిత, కవిత, రాజేశ్వరి, సుజాత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

వడుప్సా జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారం చేస్తున్న కార్యవర్గ సభ్యులు

వరంగల్: వరంగల్ ఎల్‌బీనగర్‌లోని విజ్డన్ జూనియర్ కళాశాలలో వడుప్సా వరంగల్ జిల్లా కార్యవర్గం ఆదివారం ప్రమాణ స్వీకారం చేసినట్లు జిల్లా అధ్యక్షుడు చల్లా నాగార్జునరెడ్డి తెలిపారు. ఎన్నికల అధికారులు రమేష్ రావు, చంద్రారెడ్డి, సమ్మిరెడ్డి, కమలాకర్‌రావులు సంపూర్ణ కార్యవర్గాన్ని ప్రకటించి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఉపాధ్యక్షులుగా రాధాకృష్ణ, మచ్చిక వెంకటేశ్వర్లు, ఎస్కే జాంగిర్, సహాయ కార్యదర్శులు, కన్వీనర్లు, స్పోర్ట్స్ కన్వీనర్, ప్రెస్ మీడియా కన్వీనర్ పంచకం నర్సయ్య, సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్యఅతిథిగా ట్రస్మా రాష్ట్ర సలహాదారు కొమ్మినేని భూపాల్‌రావు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాశెట్టి వెంకటేశ్వర్లు, కోశాధికారి రామమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సూర్యనారాయణ, నర్సంపేట మండల జోన్ అధ్యక్షుడు రమేష్, వర్ధన్నపేట జోన్ కార్యదర్శి హరి, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, అడ్వైజర్లు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ సాధనకు పోరాటం



మాట్లాడుతున్న ఉదయ్‌మాదిగ

వరంగల్ అర్బన్: ఎస్సీ వర్గీకరణ సాధించేవరకూ మాదిగ ఉద్యోగులు అండగా ఉంటూ పోరాడాలని వరంగల్ జిల్లా మాదిగ ఉద్యోగుల సమైక్య ఇన్‌చార్జ్ పల్లె ఉదయమాదిగ పిలుపునిచ్చారు. వరంగల్ కార్పొరేషన్ ఆవరణలో ఆదివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా హనుమకొండ దయాకర్ మాదిగ, జన్ను అనిల్‌మాదిగ, నక్కరాజు మాదిగ, కొమ్ముల చంద్రకాంత్ మాదిగ, జన్ను అఖిల్ మాదిగ, ఆరెపెల్లి అరవింద్ మాదిగ, జన్ను కుమార్ మాదిగ, ఇనగాల భాస్కర్ మాదిగ, నూకల నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పక్షపాతి పీఆర్టీయూ తెలంగాణ



మాట్లాడుతున్న మన్నె చంద్రయ్య

మడికొండ: పీఆర్టీయూ తెలంగాణ సంఘం ఉద్యమాల నుంచి ఆవిర్భవించిందని, నిత్యం ఉపాధ్యాయుల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారానికి పోరాడుతోందని సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి, మడికొండ ఎంపీపీఎస్ ఉపాధ్యాయుడు మన్నె చంద్రయ్య అన్నారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆదివారం జరిగిన పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర అత్యవసర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ రాజధాని నడిబొడ్డున సీపీఎస్‌కు వ్యతిరేకంగా నిరసన తెలిపి నిరాహార దీక్ష చేసిన మొదటి సంఘం పీఆర్టీయూ తెలంగాణ అని గుర్తుచేశారు. ఉద్యోగుల పెండింగ్ డీఏలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తూ నూతన పీఆర్సీ సంఘాన్ని ఏర్పాటు చేసి వేతన సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలపై నెలకొన్న న్యాయపరమైన చిక్కులు తొలగించడానికి సర్కారు కృషి చేయాలని చంద్రయ్య కోరారు.

విద్యార్థులకు కడియం ఫౌండేషన్ చేయూత



విద్యార్థులతో ఎమ్మెల్సీ శ్రీహరి, కడియం కావ్య

హన్మకొండ: పేద విద్యార్థులకు కడియం ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేయూతనందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈమేరకు హనుమకొండలోని తన స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో కడియం ఫౌండేషన్ అందిస్తున్న ఆర్థిక చేయూతను విద్యార్థులకు మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అందించారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలోని ఎంబీబీఎస్ చదువుతున్న కూనూరు గ్రామానికి చెందిన ఇల్లందుల వంశీ, బీఎస్సీ చదువుతున్న స్టేషన్ ఘనపూర్ గ్రామానికి చెందిన నీరటి సాయిశ్రీ, పాలిటెక్నిక్ చదువుతున్న రాజవరం గ్రామానికి చెందిన రాసమల్ల కృష్ణవేణి, ఎంబీబీఎస్ అభ్యసిస్తున్న క్యాతంపల్లి గ్రామానికి చెందిన గంగారపు సురక్షితకు ఆర్థిక సాయాన్ని అందించారు. కార్యక్రమంలో కడియం ఫౌండేషన్ అధ్యక్షురాలు కడియం కావ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఒకే వేదికపై ఆత్మీయ సమ్మేళనంలో గురువులతో పూర్వ విద్యార్థులు

మామునూరు: ఖిలా వరంగల్ మండలం మామునూరు టీఎస్ఎస్పీ నాలుగో బెటాలియన్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2001 – 02లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం జన్ను వినయ్, సింగారపు హరీశ్, అబ్బోజు కోటి, ఊరుగొండ రాము, షబానా, అనిత ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి జ్ఞాపకాలను పూర్వ విద్యార్థులు గుర్తుచేసుకున్నారు. గురువులకు ఘనంగా సన్మానించారు.

తలసేమియా బాధితులకు రక్తదానం



మాట్లాడుతున్న తారా బండిరెడ్డి

నయీంనగర్: తలసేమియా వ్యాధితో బాధపడుతున్న బాధితుల సహాయార్థం హనుమకొండ ప్రెస్‌క్లబ్ సెమినార్ హాల్‌లో ఎన్ఆర్ఐ తారా బండిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా తారా బండిరెడ్డి మాట్లాడుతూ తన మిత్రురాలు తలసేమియా వ్యాధితో బాధపడుతూ రక్తం అవసరం ఉన్నప్పుడు పడుతున్న ఇబ్బందులను గ్రహించి, తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తం సేకరించాలనే ఉద్దేశంతో తులసి పవార్ సహాయంతో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సభ్యుడు పొట్లపల్లి శ్రీనివాస్, పుల్లూరి వేణుగోపాల్, పెద్ది వెంకటనారాయణ గౌడ్, పాపిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్‌కు కంప్యూటర్ బహూకరణ

ఫొటో, వీడియో జర్నలిస్టుల కోసం కంప్యూటర్ బహూకరించిన ఎన్ఆర్ఐ తారా బండిరెడ్డి, వంశీరెడ్డికి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్, ఫొటో వీడియో జర్నలిస్టుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సంపెట వెంకటేశ్వర్లు, గొట్టె వెంకన్న, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు, ఈసీ మెంబర్లు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా అరుణ్



ఖిలా వరంగల్: మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా పడమరకోటకు చెందిన ఇనుముల అరుణ్ నియమితులయ్యారు. ఈమేరకు హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం జరిగిన సమావేశంలో అరుణ్‌కు రాష్ట్ర మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు బండి సంజీవ్ నియామక పత్రాన్ని అందజేశారు.

పింఛన్ పెంపుపై హర్షం

హన్మకొండ: దివ్యాంగులకు పింఛన్ పెంపుపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు హనుమకొండ హనుమాన్‌నగరంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చల్ల వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మొట్ల మనోహర్, శ్రీనివాస్, కుమార్ రెడ్డి, చిర్ర శ్రవణ్, రాజ్‌కుమార్, వెంకటేష్, సుమన్, శ్రీకాంత్, రాజేష్, రాంచందర్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్త

హన్మకొండ: సీజనల్ వ్యాధులపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ప్రముఖ ఫిజీషియన్, కేఎంసీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తోట శ్రీకాంత్ సూచించారు. హనుమకొండలోని కేయూ ఎంప్లాయీస్ కాలనీలోని కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సిప్లా ఏటీఓస్, మైక్రో ల్యాబ్స్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు వ్యాధుల బారిన పడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో కాలనీ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కార్యదర్శి పీ.కొండల్ రెడ్డి, కమిటీ ప్రతినిధులు జీ.రాజసుధాకర్ రెడ్డి, ఎస్.రవీందర్ రెడ్డి, నారాయణ, సుందర్, బీ.రాజన్ బాబు, సుధాకర్, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ఘనంగా బీఎంఎస్ ఆవిర్భావ వేడుకలు

ఎంజీఎం: భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) 68వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎంజీఎం ఆవరణలో కార్మికులు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంజీఎం కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి తూల సుధాకర్.. జెండా ఎగురవేశారు. అనంతరం అయన మాట్లాడుతూ ఒకే భావజాల కార్మికుల సమష్టి కృషి ఫలితంగానే దేశంలో అతిపెద్ద కార్మిక సంస్థగా బీఎంఎస్ ఏర్పడిందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా బీఎంఎస్ కన్వీనర్ మచ్చ రాజు, గోరె నాగరాజు, రంజిత్, పుష్ప, ఇందిర, జానకి, లక్ష్మి, కుమార్, విజయ్, మల్లేష్, స్వరూప, సరిత, జ్యోతి పాల్గొన్నారు.

మల్లికాంబలో అయ్యప్ప పడిపూజ

హన్మకొండ అర్బన్: అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాలసముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో మహా పడిపూజ, మహా అన్నదానం కార్యక్రమాలను వాగ్దేవి సరస్వతి ఆలయ ప్రధాన అర్చకుడు, గురుస్వామి నాగిళ్ల శరత్‌శర్మ ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో అఖిల భారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర అధ్యక్షుడు బేతి తిరుమలరావు, జనరల్ సెక్రెటరీ పల్లం రాజు, జాయింట్ సెక్రెటరీ విలాసాగరం, వీరస్వామి గౌడ్, మాజీ కార్పొరేటర్ తాటికొట్టి విద్యాసాగర్, హనుమకొండ జిల్లా కమిటీ అధ్యక్షుడు బయన సంతోష్, పీఆర్ఓ దూసెట్టి భాస్కర్, కోశాధికారి కంకటి సాగర్, జాయింట్ సెక్రెటరీ చందర్, జితేందర్, బాలరాజ్, అజయ్, రమాకాంత్‌రెడ్డి, వెంకటాచార్యులు పాల్గొన్నారు.

మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

కాజీపేట: శ్రావణ మాసోత్సవ వేడుకలను పురస్కరించుకుని కాజీపేట భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో శ్రావణ మాసోత్సవ వేడుకలను పురస్కరించుకుని భక్తులు ఆదివారం ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు అయినవోలు ప్రవీణ్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో పార్వతి, పరమేశ్వరులను లక్ష పూజలతో అలంకరించారు. ఆలయ ఉత్సవ విగ్రహాలకు అభిషేకాలు, అర్చనలు చేశారు. కార్యక్రమంలో శివ – శక్తి యూత్ అసోసియేషన్ సభ్యులతో పాటు ఆలయ పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

కాజీపేటలో పీరీల ఊరేగింపు

కాజీపేట: కాజీపేట పట్టణంలోని పుర వీధుల్లో ముతావళి అమ్మాబాయ్ ఆధ్వర్యంలో పీరీల ఊరేగింపు ఆదివారం కొనసాగింది. కర్బలా మైదానంలో జరిగిన యుద్ధంలో మరణించిన వారి జ్ఞాపకార్థం పది రోజులు శోక (సంతప) దినాలుగా ఆచరించడం ఆనవాయితీ. కుల, మతాలకు అతీతంగా పీరీలను కాలనీల్లో ఊరేగించడంతో పాటు వారు సమర్పించే కానుకలను స్వీకరిస్తుంటారు.


బాధిత కుటుంబానికి పరామర్శ

కరీమాబాద్: గ్రేటర్ వరంగల్ పరిధిలోని 43వ డివిజన్ మామునూర్ గ్రామానికి చెందిన కలకోట్ల సుశీలమ్మ(80) అనారోగ్యంతో మృతిచెందారు. కాగా, బాధిత కుటుంబ సభ్యులను కార్పొరేటర్ ఈదురు అరుణ ఆదివారం పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు ఈదురు విక్టర్, కర్ణాటక స్వామి, అరకాల మధు, ఎర్ర అనిల్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన సీనియర్ సిటిజన్స్

ఖిలా వరంగల్: వరంగల్ ఫోర్ట్‌రోడ్డు పెరకవాడలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ విద్యారణ్యపురి, గోపాలపురం హనుమకొండ జిల్లా ప్రతినిధులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అభివృద్ధి సలహా కమిటీ ఏర్పాటు చేయాలని, డే కేర్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.

మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలి



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మత్స్య కార్మికులు

హన్మకొండ: మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ మత్స్యకార్మిక సంఘం హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి మాటం పవన్ కల్యాణ్ డిమాండ్ చేశారు. హనుమకొండ సమ్మయ్యనగర్‌లో ఈనెల 27న నిర్వహించనున్న ధర్నా వాల్‌పోస్టర్లను ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మత్స్యకారులు నర్సయ్య, లత, సమ్మక్క, బైరి రాజ్‌కుమార్, రవి, అనిల్ సాంబలక్ష్మి, కుమార్ పాల్గొన్నారు.

ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం



చెక్కులు అందజేస్తున్న చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్

హన్మకొండ: ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యం బారినపడి ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతున్న పేదల వైద్య ఖర్చులు కోసం రాష్ట్ర ప్రభుత్వం సీఎం సహాయనిధి ద్వారా చేయూతనందించి ఆదుకుంటోందని వివరించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన 14మందికి రూ.11,03,500 విలువగల చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బోయినిపల్లి రంజిత్‌రావు, నాయకులు పులి రజనీకాంత్, నయీమొద్దీన్ పాల్గొన్నారు.

బాలాజీనగర్ జంక్షన్ విస్తరణపై నిర్లక్ష్యం



రాస్తారోకో చేస్తున్న సీపీఎం నాయకులు

వరంగల్: గ్రేటర్ వరంగల్ ఏనుమాముల మార్కెట్ రోడ్డులోని బాలాజీనగర్ జంక్షన్ విస్తరణపై మున్సిపల్ పాలకవర్గం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సీపీఎం కాశిబుగ్గ ఏరియా కమిటీ కార్యదర్శి మహమ్మద్ బషీర్ అహ్మద్ ఆరోపించారు. ఈమేరకు జంక్షన్ వద్ద పార్టీ కాశిబుగ్గ ఏరియా నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం నిరసన తెలిపి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బషీర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు పనులు యుద్ధప్రాతిపదికన సాగాయని, అనంతరం నత్తనడక సాగి ఇప్పుడు పూర్తిగా నిలిచిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. చినుకు పడిందంటే ఆ ప్రాంతమంతా బురద, వరద నీటిలో నిండిపోతోందని వాపోయారు. అయినా పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడం లేదని తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు దామెర రమేష్, జన్ను సురేష్, దిడ్డి సుమన్, వట్టి కల్పన, వై.రమేష్, సదానందం, ఫర్జానా, ఫర్వీన్, నాగలక్ష్మి, మంజుల, రజిత, హాసిని, అంజద్ పాషా, వెంకటేష్, నరేష్, నరసింహులు, పరంజ్యోతి, ఇందిర పాల్గొన్నారు.

బహుజన రాజ్యాధికారమే బీఎల్ఎఫ్ లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న నర్ర ప్రతాప్

వరంగల్ చౌరస్తా: బహుజన రాజ్యాధికారమే బీఎల్ఎఫ్ లక్ష్యమని, ఆ దిశగా తెలంగాణ రాజకీయం ప్రత్యామ్నాయం కావాలని బహుజన ఉద్యమ నాయకుడు బీఎల్ఎఫ్ పార్లమెంట్ కన్వీనర్ నర్ర ప్రతాప్, డాక్టర్ చింతం ప్రవీణ్, ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. వరంగల్ అండర్ బ్రిడ్జి వద్ద ఎంసీపీఐ(యూ) కార్యాలయంలోని ఓంకార్ భవన్‌లో బీఎల్ఎఫ్ తూర్పు నియోజకవర్గ కన్వీనర్ ఐతం నాగేష్ అధ్యక్షతన ఆదివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సమాజంలో 93% ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రకుల పేదలతో కూడిన బహుజన తెలంగాణ కోసం, బహుజన రాజ్యాధికారం కోసం ఉద్యమించాలని సూచించారు. బలిదానాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణలో 5% ఉన్న ఆధిపత్య కులాల యాజమాన్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పాలిస్తోందని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం.. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా పాలన సాగిస్తోందని ఆరోపించారు. అనంతరం నూతన కార్యవరాన్ని ఎన్నుకున్నారు. బీఎల్ఎఫ్ తూర్పు నియోజకవర్గ కన్వీనర్‌గా ఐతం నాగేష్, కో కన్వీనర్‌గా సుంచు జగదీశ్వర్, కమిటీ సభ్యులుగా కేడల ప్రసాద్, చింతల అనిల్, గోరంటాల శరత్ బాబు, పరిమళ గోవర్ధన్ రాజు, నల్లెల రాజేందర్ లతోపాటు మరో పదిమందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

కేడీసీలో హరితహారం



మొక్కలు నాటుతున్న పూర్వ విద్యార్థులు

విద్యారణ్యపురి: హరితహారంలో భాగంగా హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థులు ఆదివారం పలు మొక్కలు నాటారు. అనంతరం కేడీసీ అలుమ్ని సమావేశాన్ని నిర్వహించారు. దాతల నుంచి విరాళాలు సేకరించి కేడీసీలో అలుమ్ని బ్లాక్ నిర్మించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. కార్యక్రమంలో కేడీసీ పూర్వ విద్యార్థులు మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యుడు ప్రొఫెసర్ అజ్మీరా సీతారాంనాయక్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సార్ల రాజు, అలుమ్ని అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎన్‌వీఎస్.చారి, జనరల్ సెక్రటరీ డాక్టర్ సోమిరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజిరెడ్డి, కోశాధికారి డాక్టర్ వినోద్‌రావు, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు రామకృష్ణారెడ్డి, సదానందం, ఆర్.మొగిలి, జగదీశ్‌బాబు, కమలాకర్, భూషణ్, సుధాకరస్వామి, శ్రీధర్, మహేందర్, వంశీ, స్రవంతి ఉన్నారు.